మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 28 ఏప్రిల్ 2024 పేజీలు 8

# మేలో నెల రోజులపాటు చెస్ సమ్మర్ క్యాంప్

## - చెస్ అసోషియేషన్ అధ్యక్షుడు యస్. ఆనంద్ బాబు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్ :** ఈ వేసవి కాలంలో జరుగుతున్న వివిధ రకాల పోటీలలో భాగంగా చెస్ పోటీలపై ముఖ్యంగా యువత క్రేజీ పెంచుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రలో పాఠశాల, కళాశాలల విద్యార్థులు చెస్ పోటీలపై ఆసక్తి చూపిస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాదికూడా జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో సమ్మర్ క్యాంప్ నెల రోజులపాటు నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా డెమోక్రటీస్ చెస్ ఆసోషియేషన్ అధ్యక్షుడు యస్. ఆనంద్ బాబు తెలిపారు. తాత్కాలిక రుసుముతో చెస్ క్రీడలపై శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళలలో క్యాంప్ జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆసక్తిగల చదరంగం క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకొని క్యాంప్‌కు సిద్ధం కావాలని సూచించారు. వివరాలకు 9966137908 సంప్రదించాలి.

# బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ సందర్భంగా తెలంగాణ తల్లికి నివాళులు అర్పించి బిఆర్ఎస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇరవై మూడేండ్ల కింద ఇదే రోజు పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి చిన్న చిన్న అడుగులతో ప్రారంబమై ఘనమైన విజయలతో ముందుకెళ్లిన చరిత్ర మనపార్టీకి ఉందన్నారు. 2001వ సంవత్సరంలో హైదరాబాద్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ సిద్ధాంతకర్తగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఉద్యమ పార్టిగా ఆవిర్బవించి తెలంగాణ రాష్ట్ర సాధన కళను సాకరం చేసుకొని విజయవంతంగా బంగారు తెలంగాణగా రూపమిచ్చిన పార్టీ మన పార్టీ అన్నారు. విజయ పరంపరలో భాగంగా తెలంగాణాలో వచ్చిన మార్పును దేశ ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మర్చి ముందుకెళు న్న ప్రస్తుత తరుణంలో మన పాత్ర కీలకమైనదన్నారు. తెలంగాణలో తెచ్చిన అభివృద్ధి, సంక్షేమం దేశ ప్రజలకు కొత్త ఉదాహరణగా నిలిచిన తెలంగాణ మోడల్ ను దేశానికి ఇవ్వడమే మన లక్ష్యంగా ముందుకెళ్లాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రకజలకు ఇచ్చిన పథకాలైన రైతుబంధు, రైతుబీమా, మద్దతు ధర, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు, సాగు నీరు, తాగునీరు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్టు, దళితబంధు, సీఎంఆర్ఎఫ్,

మిగతా 2లో

# పాలమూరు ఆత్మగౌరవాన్ని గెలుపించుకుందాం

## - కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తే పాలమూరు ఆత్మగౌరవాన్ని గెలిపించినట్లు అవుతుందని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పది ఏండ్లు దోపిడి యంత్రాలుగా మారి పాలమూరు అభివృద్ధిని గాలికి వదిలేసిన బిజెపి బిఆర్‌యస్ ఇప్పుడు అభివృద్ధి జపం చేయడం సిగ్గుచేటు అన్నారు. శనివారం లోక్‌సభ ఎన్నికల కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, చల్లా వంశీచంద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి అవినీతితో



రాజ్యమేలాలనే అక్రమార్కుల వక్ర బుద్ధిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలుపించాలని కోరారు. ప్రజలను మోసం చేసే చరిత్ర ఉన్న బిజిపిని ఓడించాలన్నారు. మేక్ ఇన్ ఇండియా పేరుట కోట్లాది ఉద్యగ, ఉపాధి అవకాశం కల్పిస్తామని యువతకు మూతులు నాకించే గోతులు తీసిన బిజెపి ప్రభుత్వాన్ని కారాగర్భంలో కలిపేందుకు సిద్దంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మతనోమ్మదం పేరుట ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు అడగడం బిజెపికే చెల్లింది అన్నారు. మోడీ పాలనలో రైతులకు ఆదాయం రెట్టింపు అయిందా? యువతకు

మిగతా 2లో

# జనంలో మార్పు మళ్లీ అధికారంలోకి మనమే

- పది ఎకరాలకు పైబడి రైతుబంధు ఇస్తే ఏం పోతది
- తెలంగాణ తెచ్చినోన్ని నన్ను సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి తిట్టడం సబబేనా
- నాగర్‌కర్నూల్ రోడ్డు షోలో మాజీ సీఎం కేసీఆర్ ధీమా



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలేవి నెరవేరే లేదని బిజెపి అక్కరకు రాని చుట్టమని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. శనివారం రాత్రి 8 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో లో కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంటు తెలంగాణ తెచ్చిన కెసిఆర్ ను రేవంత్ రెడ్డి దుయ్యబట్టడాన్ని

మిగతా 2లో



# మందు బాబులకు అడ్డాగా కుమ్మరివాడి పాఠశాల

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని బండ్లగేరిలో ఉన్న ప్రభుత్వ కుమ్మరివాడి ఉన్నతపాఠశాలలో గత కొన్నిరోజులుగా మందుబాబులు తమ అడ్డాగా మార్చుకున్నారు. సెలువు దినాలలో, రాత్రి వేళలలో పాఠశాల ప్రాంగణంలో దర్జాగా మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. తాగిన బీరు సీసాలు పాఠశాల వెనుక భాగం గోడల మధ్య పడేసి వెళ్తున్నారు. కొన్ని సీసాలు పగిలిపోయి విద్యా ర్థులకు ఇబ్బందికరంగా ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని ముఖ్యంగా పోలీసులు గస్తి నిర్వహించి తాగుబోతులను శిక్షించాలని కోరారు.





## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

గురుకుల పాఠశాలల లాంటి విజయ వంతమైన పథకాలతో పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే నెంబర్ 1 నిలిపిన చరిత్ర మన పార్టీకి ఉందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను తన సొంత పిల్లల్లా చూస్తుందని ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకున్న వారికీ రెండు లక్షల భీమను అందిస్తున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీని మళ్ళీ అధికారంలోకి తెస్తారు, ప్రజలు చేసిన మేలును ఎప్పుడు మర్చిపోరన్నారు. 420 దొంగ హామీలకు మోసపోయిన ప్రజలు100 రోజుల పాలనలోనే కేసీఆర్ గారిని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, జడ్పీటీసీలు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ జంబూ రమన్ గౌడ్, గద్దం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, కౌన్సిలర్లు నాగిరెడ్డి, దొలు, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నరహరి శ్రీనివాసులు, మురళి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మానాయుడు, ప్రధానకార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, మల్లకల్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యరెడ్డి, విక్రమ సింహ రెడ్డి, దేవాలయ చైర్మన్ జమ్మిచేడు సతీష్, మైబూబ్, రామయ్య, రిజ్వాన్, కురుమన్న, భగీరథ వంశీ, ముబీన్, ఆలూరు రామయ్య, పెద్దపల్లి అజయ్, వంత భాస్కర్, జానకి రాముడు, గంట రమేష్, బాలాజీ, పుట్ట విజయ్, గాంధీ, శ్రీనివాస్ యాదవ్, ప్రవీన్, ప్రీతం, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పాలమూరు ఆత్మగౌరవాన్ని గెలుపించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగాలు ఇచ్చారా? నల్లధనాన్ని ప్రతి ఒక్కరి బ్యాంక్ ఖాతాలో 15 లక్షలు జమచేశారా? పేదలకు ఇళ్ళు నిర్మించి ఇచ్చారా? ఈ సమాధానం చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. బిజెపి అభ్యర్థి డికె అరుణకు ఓటు వేస్తే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పాడెక్కడం ఖాయం అని విమర్శించారు. గ్రామ భూస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, పిపిసి నాయకులు యన్పి వెంకటేష్, వినోద్ కుమార్, మునిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ నాయకులు మధుసూధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సిరాజ్ ఖాద్రి రబ్బానీ, శేఖర్ తదిరులు పాల్గొన్నారు.

# భగభగ మండుతున్న ఎండలు

## - దాటుతున్న 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు



**రేవల్లి మేజర్‌న్యూస్:** వేసవి కాలం కావడంతో సూర్యుడు నేలపై నిప్పులు కురిపిస్తున్నాడు.దంచి కొడుతున్న ఎండలు మండలంలో దగదగా మండుతున్న ఎండలు మాడు మంటెక్కిస్తున్నాయి. ఉదయం 9 గంటలు దాటితే చాలు భానుడు నిప్పులు చిమ్ముతుం డడంతో రేవల్లి మండలంలో జనం అల్లాడుతున్నారు. ఈ నెలలోనే భానుడు ఇంతగా భగభగ మంటూ 42 డిగ్రీల టెంపరేచర్ల కు పెంచితే, వచ్చే నెలలో ఏవిధంగా ఉంటాయో అని బయపడుతున్నారు.మరో వైపు ప్రజలు ఉక్క పూతతో అల్లాడిపోతున్నరు. వేడి గాలులు కూడా ప్రజలను ఉకిరి బిక్కిరి చేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటికి వస్తే చాలు ఎండ వేడికి జడుసుకుంటున్నారు. ఉదయమే ఎండ తీవ్రతతో వేర్వేరు పనులపై వెళ్లే వాళ్లంతా ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ప్రధాన రహదారులు, కూడళ్లు వ్యవసాయ పొలాల్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు అవస్తలు పడుతున్నారు. సాధారణంగా ఏప్రిల్ లో 40 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. కానీ ఇప్పుడు 42 డిగ్రీల టెంపరేచర్లు దాటి నమోదు అవుతున్నాయి. మే నెల అప్పుడే వచ్చేసిందా అన్నట్లుగా సూర్యుడు నిప్పులు చిమ్ముతున్నాడు. ఇప్పుడే ఎండ మంట ఇలా ఉంటే, మే లో ఏ విధంగా ఉంటాయి అని, వచ్చేది మే నెలలో ఇంకా ఎంత ఉండాలి అని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.సామెత లాగా రోహిణి కార్తిలో రోకలి బండలు పగలడం ఖాయమేనా అన్న అనుమానాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎండే కదా అని ఆ శ్రద్ద చేస్తే వడదెబ్బ బారిన పడటం ఖాయం. మండలంలో ఒక నెల లోనే వడదెబ్బకు 15 మంది బారిన పడ్డారని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న డాక్టర్లు తెలిపారు. ఒక వేళ ఎవరన్న ఎండ వేడికి వడ దెబ్బ తాకిడి గురైతే వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించలని, డాక్టర్లు ప్రజలకు ఎండలు బాగా ముదరడంతో బయటకి వెళ్లే సమయంలో తగు జాగ్రత్తలు గొడుగు,టోపీ లాంటివి రక్షణగా తీసుకువెళ్లాలి. వీలైనంత వరకు తెలుపు రంగు దుస్తులు ధరిస్తే ఎండ బారి నుంచి కాపాడుకోవచ్చని. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు సమీపంలో ఉండే దుకాణాల దగ్గరకు వెళ్లి, చల్లదనం ఎక్కువగా ఉండే శీతల పానీయం తాగేందుకు ప్రయత్నించకూడదని. ఎక్కువ చల్లదనం ఉండే పానీయం తాగే సమయంలో శరీర ఉష్ణోగ్రతలో తేడా వచ్చి ఇబ్బందికి గురయ్యే అవకాశం ఉంటుంది. మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు లాంటివి వెంట తీసుకు వెళ్ళడం మంచిదని ఆర్.ఎం.పి, ప్రభుత్వ డాక్టర్ల దగ్గరికి వచ్చేవారికి వారు సలహాలిస్తూ సూచించారు.

# మళ్లీ అధికారంలోకి మనమే

(మొదటిపేజీ తరువాయి)



కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లాంటి అంశాలపై 20 నిమిషాలకు పైగా మాట్లాడారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ పది ఎకరాలకు రైతుబంధు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది అని ప్రజల సొమ్ము రైతులకు ఇవ్వడానికి వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు. తాను కష్టపడి రూపొందించిన మిషన్ భగీరథ పథకం ద్వారా నీటిని ఇవ్వలేకపో తున్నారని తాగునీటికి మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదడు కరగదీసి రైతు బంధు పథకం ప్రవేశపెడితే దాన్ని కూడా అమలు చేయడం లేదని ఇప్పటివరకు రాష్ట్రంలో 285 మంది రైతులు చనిపోయారని అన్నారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్సు పంచాయతీ పడిందని ప్రజల తరఫున వాదించేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నాడని కాంగ్రెస్ మెడలు వంచుతానని అందుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు బ్రహ్మాండమైన మెజారిటీ ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్పి సాదాసీదా ఐపీఎస్ అధికారి కాదని ఆయన గురుకులాలలో ఎంతోమంది ఐఏఎస్ ఐపీఎస్ ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కేస్తాయికి విద్యార్థులు తీర్చిదిద్దారని కొనియాడారు. సొంత గడ్డ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన ఈ మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించాలని పిలుపునిచ్చారు బిజెపికి ఓటు వేస్తే వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటార్లకు మీటర్లు పెడతారని ఆరోపించారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మధ్యన జరుగుతున్న పోరాటమని ఇందులో నిజాన్ని గెలిపించాలని అబద్ధం ఓడిపోవాలని అన్నారు తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే తాను పార్లమెంటుకు వెళితే నాగర్ కర్నూల్ గడ్డపై ఉన్న ప్రతి ఒక్కరూ పార్లమెంటులో ఉన్నట్లేనని అన్నారు.

**ఉయ్యాలవాడ నుండి రోడ్ షో ప్రారంభం..**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ నుండి రోడ్ షో నిర్వహించారు ఈ రోడ్ షోలో పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ప్రజలు వచ్చారు వివిధ వేషధారణలు సాంస్కృతిక కార్యక్రమాలతో కేసీఆర్ కు స్వాగతం పలికారు. ఈ రోడ్ షోలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాగం జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ అచ్చంపేట మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు

## రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో

# యువతకు 60 శాతం అవకాశం కల్పిస్తాం

## - డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు 60 శాతం అవకాశం కల్పిస్తామని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని లింగాల్ రోడ్డు నందుగల బి కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పార్లమెంటు పార్లమెంట్ సన్నాహక సమావేశానికి ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ డిసిసి అధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మీరు కొట్లాడి పోరాటం చేస్తేనే ఈరోజు నేను ఎమ్మెల్యే పదవిలో ఉన్న అన్నారు. ఎన్ ఎస్ యు ఐ నాయకుల కార్యకర్తల పోరాటం మరువలేనిదని అన్నారు. నేను అందరికీ అందుబాటులో ఉంటానని డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అనంతరం ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తానని, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, కార్యకర్తల కృషివల్లే నేను ఈ ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఎన్ ఎస్ వి ఐ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ మల్లు రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరుణమ్మ వెంబడి ఉన్నది 20 వేల కోట్ల మెంబర్షిప్ ఉన్న బిజెపి కార్యకర్తలు

## - రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ నాగురావ్ నామోజీ

## - కొన్ని వేల కాంట్రాక్టర్లు తీసుకొని ఆకరి క్షణంలో వెన్నుపోటు పొడిచారు

## - గద్వాల మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** ఆశ ఉండాలి కాని అత్యాశ ఉండకూడదనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి అన్నారు. నా మాట మన్నించి పార్టీలోకి వచ్చిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన గద్వాల్ మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి అరుణమ్మ వెంబడి ఉన్నది ఇరవై కోట్ల మంది మెంబర్షిప్ ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉన్నారని నాగురావ్ నమోజీ అన్నారు. నర్వ మండల కేంద్రంలో శనివారం నాడు మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర క్రమశిక్షణ చైర్మెన్ నాగురావ్ నామోజీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు డీకే అరుణమ్మ వెంబడి ఉన్నది 19 మంది ముఖ్యమంత్రులు, ఒక్కవేయు ముడు వందల మూడు మంది ఎంపీలు, ఇరవై కోట్ల మంది మెంబర్షిప్ ఉన్న భారతీయ జనత పార్టీ కార్యకర్తలు అన్నారు. గద్వాల్ మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి మాట్లాడుతూ ఈ పార్టీలో ఉండి అన్ని విధాలుగా లాభం పొంది కొన్ని వేల కాంట్రాక్టులు తీసుకుని ఆకరి క్షణంలో వెన్ను పోటు పొడిచిన వారి స్థానంలో సర్వే రూపకంగా ఎవరు ఉన్నారు అని చూస్తే బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ మాసంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన నన్ను పక్కన పెట్టి నన్ను సంప్రదించకుండా నా ప్రమేయం లేకుండా జలంధర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు జలంధర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేరుకున్నందుకు నేను నా అనుచరులు తో కలిసి బిజెపి పార్టీలో చేరామని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను నమ్ముకుని నా వెంట ఉన్న కార్యకర్తలకు ఎవరికి ఏలాంటి విషయం చెప్పకుండా వెళ్లినందుకు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి క్షమాపణ కోరగా ఆయన అనుసరులు కొందరు బీజేపీ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వావిల నరేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,భాస్కర్, బలరామ్, భాస్కర్ రెడ్డి కార్యాకర్తలు వావిల రవి, తిరుపతి, కుర్మన్న, సురేందర్, మహేష్, డి ఆంజనేయులు నవీన్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## బి.ఆర్.యస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తా దగ్గర భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా, పట్టణ నాయకుల తో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి, జిల్లాలోని పార్టీ శ్రేణులకు, భారత రాష్ట్ర సమితి కుటుంబ,సభ్యులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగం గా అచ్చంపేట నియోజక వర్గం అమ్రాబాద్ మండలం బి కే ఉప్పునుంతల తిరు మలాపురం జంగారెడ్డిపల్లి ఏంరెడ్డిపల్లి చింతలోని పలె గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవినీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ కేంద్రంలోని ఇండియా కూటమిని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి నీ చేయాలని కోరిన డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కార్యక్రమంలో మండల నాయకులు స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన పేట బుచ్చన్న (70) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన బుచ్చన్న మృతి చెందడంతో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏదుట్ల రవి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుంటి కర్ణాకర్ యూత్ ఉపాధ్యక్షుడు సింగారం చరణ్ తదితరులున్నారు

## మృతుడి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన బత్తిని సామెలు నిన్న ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగసానిపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనువాసులు, మాజీ ఉపసర్పంచ్ వడ్డే కురుమన్న చేతుల మీదుగా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగా కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జె ఆశన్న, సర్పంచ్ ముత్త ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు భీమయ్య, నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ వడ్డే కురుమన్న, గ్రామ నాయకులు రవి, చిన్న గోవిందు, రాజేందర్, బోయ దేవేంద్రం, గొల్ల గోపాల్, శాంతయ్య, ఆనంద్ తదితరులు నివాళులర్పించడం జరిగింది.

# చికిత్స కంటే నివారణ ముఖ్యం

### - రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి - జిల్లాలో రోజుకు 100కుపైగా ఎయిడ్స్ కేసులు

### - టిబి,ఎయిడ్స్ నివారణ దిశగా యువత కృషి అవసరం : డా ప్రావీణ




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ సెల్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు సంయుక్తంగా శనివారం లైబ్రరీ ఆడిటోరియంలో రెడ్ రిబ్బన్ క్లబ్ స్థాపన- అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిజిస్ట్రార్ డా మధుసుధాన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఘీభావానికి చిహ్నంగా మాదకద్రావ్య నిరోధం, మద్యం సేవించి వాహనాలు నడపడం గురించి అవగాహన కల్పించడం కొరకు రెడ్ రిబ్బన్ క్లబ్ ఇంటర్నేషనల్ 1993లో ఏర్పడిందని గుర్తుచేశారు. చికిత్స యే కానీ నివారణ లేని వ్యాధి ఎయిడ్స్ అని ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ కోట్లాదిమందిని బాధపెడుతుందని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సహానుభూతిగా, సంఘీభావంగా, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు రెడ్ రిబ్బన్ ధరిస్తారని, ఎయిడ్స్ పై అవగాహనకు 1990లో ప్రిన్సెస్ డయానా విశేష కృషి చేశారని అన్నారు. శ్రీశైలం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రేమను పంచాలనే లక్ష్యంతో హృదయం ఆకారంలో మలిచిన రెడ్ రిబ్బను చాతిపై ధరిస్తారని, నూతనంగా ఏర్పడ్డ మహబూబ్నగర్ జిల్లాలో రోజుకు 100కు పైగా ఎయిడ్స్ కేసులు నమోదు అవుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1.58 లక్షలు,భారతదేశంలో 23.19 లక్షల ఎయిడ్స్ బాధితులు ఉన్నారని, రెడ్ రిబ్బన్ క్లబ్స్ ల లక్ష్యము సానుకూల దృక్పథాన్ని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని,స్వచ్ఛందగా రక్తాన్ని దానం చేయుట గురుంచి కాలేజీలలో 25 మంది ఒక యూనిట్ గా ఏర్పరిచి వారికి ఎయిడ్స్ హెచ్ఐవి పై బ్లడ్ డొనేషన్ పై అవగాహన కల్పించి, గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రాణాంతక వ్యాధి నుంచి బయట పడాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ మాట్లాడుతూ, సమాజాన్ని పీడీస్తున్న ఎయిడ్స్, టీబీ, క్యాన్సర్ మొదలగు నీవారించాలంటే, ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని, ప్రోగ్రాం అధికారులు, వాలంటీర్స్ కలిసి విస్తృతంగా అవగాహన కల్పించాలని,పాలమూరు యూనివర్సిటీ పరిధిలో 30 రెడ్ రిబ్బన్ క్లబ్ స్థాపన జరిగిందని, ఆయా ప్రోగ్రాం అధికారులకు బ్యానరు, మెమొంటో, మోడల్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని, త్వరలో రెడ్ రిబన్ క్లబ్స్ కు నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య,డాక్టర్ జరీనా డిఎంఎఫ్‌హెచ్ఓ, కో కన్వీనర్స్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, గాలన్న, డాక్టర్ ఈశ్వర్ కుమార్, డాక్టర్ రవికుమార్, గ్రామ అధికారులు ప్రోగ్రాం అధికారులు జ్ఞానేశ్వర్, సంతోష్, జగన్ మోహన్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పర్యటనను విజయవంతం చేద్దాం

### - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటనను విజయవంతం చేద్దాంమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ పర్యటన సందర్భంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ దిశ దశను మార్చే ఎన్నికలు కనుక జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. పదేళ్లలో దేశం 50 యేండ్లు వెనక్కి వెళ్లిందని దీనికి చిన్న ఉదాహరణ నిత్యావసర ధరలని చెప్పారు. ఉదాహరణకు 2014లో లీటర్ 60రూపాయలు ఉన్న వంట నూనె ఇప్పుడు లీటర్ 120 కి తెచ్చారని, డీజిల్ 65 నుండి 112 తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పరిస్థితి చూస్తున్నాం.. జనాలకు 100 రోజుల పాలన చూసే తిడుతున్నారు. ఇక ఆరు గ్యారంటీలు ఎం చేస్తారో ఏమో ఇప్పటివరకు రైతుబందు లేదు, రుణమాఫీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దొంగ హామీలు నమ్మి మోసపోయారు.. ఇప్పుడు నమ్మే పరిస్థితి లేదు. మనం సరిగా జనాలకు చెప్పగలిగితే మనదే గెలుపు కాబట్టి పార్లమెంట్ లో గట్టిగా మాట్లాడే మనోడు, ఈ ప్రాంతవాసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ఉంటే మనకెంత లాభమో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇలా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దేశానికి, ప్రజలకు, రైతులకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదివారం ఉదయం 06:00 గంటల నుండి గద్వాల పట్టణంలో మార్నింగ్ వాకర్స్ తో ప్రచారంలో పాల్గొంటారు. ఉదయం 08:30 నిమిషాలకు మల్దకల్ మండలం దాసరిపల్లి గ్రామంలో సవరమ్మ గుడిలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 09:00 గంటలకు గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో డా. బీఆర్ అంబెద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి అక్కడ నుండి పాగుంట గ్రామానికి వెళ్తారు. ఉదయం 10:00 గంటలకు కేటీ దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో పాగుంట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పూజలు చేసి రోడ్ షో పాల్గొంటారు. మధ్యాహ్నం 01:00 గంటకు గట్టు మండల కేంద్రంలో రోడ్డు షోలో పాల్గొంటారు. సాయంత్రం 05:00 గంటలకు మల్దకల్ మండల కేంద్రంలో దశమి కట్ట దగ్గర రోడ్డు షోలో పాల్గొంటారు. రాత్రి 08:00 గంటలకు ధరూర్ మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తా దగ్గర రోడ్డు షోలో పాల్గొంటారని , విజయవంతం చేయాలన్నారు.

## సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి

### - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లైతే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వాహణపై ఏదైనా అభ్యంతరాలు ఫిర్యాదులు ఉంటే కమాండ్ కంట్రోల్ రూమ్ గ్రీవెన్స్ పోర్టల్, 1950, సంప్రదించాలని సూచించారు. నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, కలెక్టరేట్ కార్యాలయాల్లో సి విజిల్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రైవేట్ ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి 10 గంటల తరువాత ప్రచారం తదితర వాటిపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క పౌరుడు తన ముందు జరిగే ఎన్నికల ఉల్లంఘనలు, అక్రమాలను నేరుగా ఫిర్యాదు చేయవచ్చు నన్నారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడం, అభ్యర్థుల దుష్ప్రవర్తనపై ఎవరైనా ఫిర్యాదులపై చేయవచ్చునని తెలిపారు. వాటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను తీసి సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే ఎన్నికల అధికారులకు చేకూరుతుందన్నారు. ఈ ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. మన దగ్గర ఉన్న స్మార్ట్‌ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి సీ విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలని, అందులో మన వివరాలతో లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఎక్కడైనా డబ్బు, మద్యం, గిఫ్టులు పంపిణీ గానీ.. సరఫరా గానీ జరిగినట్లు గుర్తిస్తే.. వాటిని రహస్యంగా సెల్‌ఫోన్‌లో ఫోటోలు తీసి వాటిని సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి వివరాలు వెల్లడించాలన్నారు. 2 నిమిషాల నిడివి ఉన్న వీడియోలను కూడా అప్‌లోడ్ చేసే అవకాశం ఉంటుందని, ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసే సమయంలో సెల్‌ఫోన్‌లో జీపీఎస్ ఆన్ చేసి ఉండాలని, అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. అంతేకాకుండా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఎవరైనా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినా ఫిర్యాదు చేయొచ్చు తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా పంపిన పంపిన ఫోటోలు, వీడియోల ద్వారా ఎన్నికల్లో అక్రమాలను అరికట్టవచ్చు అని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## నేడు కౌకుంట్ల మండలానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి రాక

### - కౌకుంట్ల మండల అధ్యక్షులు ఎం రాఘవేందర్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** నేడు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పార్లమెంట్ ఎన్ని కల ప్రచార నిమిత్తం ఉదయం 11 గంటలకు కౌకుంట్ల మండలానికి విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా కౌకుం ట్ల గ్రామ ప్రజలు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి ఘనస్వాగతం పలకాలని కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి కోరారు. అదేవిధంగా ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎంఎస్‌యు, ఐఐఎన్‌టి యుసి, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని, విజయ వంతం చేయాలని కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎం రాఘవేందర్ రెడ్డి మరియు యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ పిలుపునిచ్చారు.

## పాలెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ ఆలార్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాల యంలో శ్రీక్రోది నామ సంవత్సరం చైత్ర మాసం శనివారం సంకటహర చతుర్థి నాడు వేదమంత్రోచరణల మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు 16మంది దంపతులతో, భక్తులచే భక్తిశ్రద్ధలతో జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. ఈరోజు 16 మంది దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు సామూహికంగా వ్రతాలలో పాల్గొని వ్రతాలు చేశారని అన్నారు. లోక కళ్యాణార్థుడు విష్ణుమూర్తి స్వామివారిని పూజించిన,సేవించిన విశేష ఫలితం ఉంటుందని అన్నారు. భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతకల్పం విన్న భక్తులకు, తీర్థప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయి అనీ, స్వామివారికి ముడుపులు చెల్లిస్తున్నారని అన్నారు. భక్తులకు ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు దేవాలయంలో చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి సిహెచ్ రంగారావు తెలిపారు. అనంతరం కళ్యాణమండపంలో భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు జయంత్,శుక్ల,చక్రపాణి, ఆలయ సిబ్బంది శ్రీరాం బాబయ్య,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో నగదు సీజ్



**కృష్ణ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్ల నేపథ్యంలో 150 జాతీ య రహదారి కర్ణాటక సరిహద్దు చేగుంట చెక్పోస్ట్ వద్ద శనివారం ఎస్ఐ నవీద్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసుల వాహనాల తనిఖీలో చేపట్టారు. కర్ణాటక నుంచి వస్తున్న యాద్గీర్ కు చెందిన శివప్ప తండ్రి నింగప్ప గల వాహనం తనిఖీ చేయగా 1లక్ష ఇరవై వేల రూపాయలు ఎలాంటి పత్రాలు, రసీదులు లేకుండా డబ్బును తరలిస్తుండగా పట్టుకుని ఆ నగదును సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి పంపించినట్లు ఎస్సై తెలిపారు. ఆనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవ్వరు కూడా 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకువెళ్ళరాదని ఒకవేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన రసీదులు కలిగి ఉండాలని లేనియెడల అట్టి డబ్బులను సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

## ఇంటర్ ఫలితాలలో అక్షర కళాశాల విద్యార్థుల విజయకేతనం

### -నిష్ణాతులైన అధ్యాపకులచే బోధనా తరగతులు -డిజిటల్ బోర్డులతో బోధన

### -కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అక్షర జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో విజయ దంకా మోగించారని కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రథమ సంవత్సరము బిపిసి విభాగములో శ్ ఆయేషా ఇస్రా సిద్దికి. 437/440 , భార్గవి436, లక్ష్మీ ప్రియ 436, సానియా ఆఫ్ నైన్ 436, సౌమ్య 431, ఎం ఎ ఎ పిసి విభాగములో అఖిల్ గౌడ్462, కృతి శ్రీ 460, కౌశిక 457, బి. వర్షిత ఎ 457, మార్కులు సాధించారని తెలిపారు. ద్వితియ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సుహారీత్ భరద్వాజ 988, పి శిరీష 976, గాయత్రి నేహా తబస్సుం -973, త్రిపుర 967, రేష్మిత 946 లు మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బిపిసి విభాగములో ఆమెన తబస్సుం 974, ఆసియా తబస్సు%%% 960 అస్మాసిద్ధికి 953 లు మంచి మార్కులు సాధించారు. కళాశాల సెక్రటరీ కే. ఫణి ప్రసాద్, కళాశాల లెక్చరర్స్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రశంసించారు. స్థాపించిన రెండు సంవత్సరాల లోనే కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలలో దూసుకుపోతున్న అక్షర జూనియర్ కళాశాల. నిష్ణాతులైన అధ్యాపకులు డిజిటల్ బోర్డుల తో విద్యార్థులకు పరిపూర్ణ, నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు. తల్లిదండ్రులు కోరుకునే విధంగా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుంది అక్షర జూనియర్ కళాశాల. స్లిప్ టెస్టులు, వారాంతపు పరీక్షలు ఐఐటి, జేఈఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు సంపూర్ణ పరిజ్ఞానాన్ని అందిస్తూ, నీట్ మెడిసిన్ జేఈఈ విభాగంలో అక్షర జూనియర్ కళాశాల సత్తా చాటుతుందని విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

## దళితుల స్థితిగతుల్లో మార్పు ... బీజేపీతోనే సాధ్యం

### - బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కిరణ్



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దళితుల స్థితిగతుల్లో మార్పు రావాలంటే అది బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమవుతుందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కిరణ్ పేర్కొన్నారు. పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్‌లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతి కిరణ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్లో బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని, దానికోసం పార్లమెంటులోని ఎస్సీలంతా మూకుమ్మడిగా బిజెపికి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ ప్రసాద్ కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. దేశంలో 12 మంది దళితులకు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించి, దళితుడిని రాష్ట్రపతి చేసిన దళిత పక్షపాతి నరేంద్ర మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. దళితులు అణగారిన వర్గాల ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి దళిత సమాజం మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ సమ్మేళనంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జలాల్ శివుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ ,మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, సామెల్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, కురిమిద్ద యాదగిరి, నరసింహ, కొయ్యల శ్రీనివాసులు, విజయ్, చాణక్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో బాల్ నగర్, ఇందిరా కాలనీ, గాంధీనగర్ శనివారం రెండవ రోజు మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మన పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల వద్దకు పాలన ప్రజల ప్రభుత్వం ఈ ప్రజల ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు పెట్టిన ఢిల్లీ నుండి గల్లీ వరకు చేరాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని, గత బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా రైతులకు రుణమాఫీ చేయలేదు అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ఇలాంటి ప్రభుత్వాలను నమ్మకండి అని, అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని అన్నారు. ప్రజలారా బిజెపి టిఆర్ఎస్ పార్టీ మాయమాటలు నమ్మకండి పిలిస్తే పలికే నాయకుడు మన డాక్టర్ మల్లు రవి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ మార్నింగ్ వాక్ లో వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబర్స్, మాజీ కౌన్సిలర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ, మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, సేవాదళ్, అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకో వాలని ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ తెలిపారు. ఎంపీ ఎలక్షన్ సందర్భంగా మండల కేంద్రమైన కోయిల్ కొండ లో కేంద్ర పోలీస్ బలగాలతో కవతు నిర్వహించారు. గ్రామాలలో ఉన్న ప్రజలకు పోలీస్ రక్షణ తప్పనిసరి ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ఐ రాఘవేందర్, పోలీస్ బాలు, పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** చిన్ననాటి మిత్రుడి కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలిసి చిరకాల చిన్ననాటి స్నేహితులు తన క్లాస్ మెంట్లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం నాడు పదవ తరగతి 89-90 బ్యాచ్ మిత్రుడు దివంగత మైనుద్దీన్ మూడవ కుమార్తె వివాహమునకు వారి క్లాస్మేట్ వింజమూరు మాజీ సర్పంచ్ డి రాజు, జి నాగిరెడ్డి, వెంకటయ్య ధారాసింగ్ ,లక్ష్మణ్ అందరూ కలిసి మైనుద్దీన్ భార్యకు15000 రూపాయలు నగదును అందజేశారు.

## పోగొట్టుకున్న రెండు ఫోన్లు రికవరీ : ఎస్సై నవీద్




**కృష్ణ మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న రెండు ఫోన్లను రికవరీ చేసి శనివారం బాధితులకు ఎస్సై నవీద్ అందజేశారు. ముడు మల్ గ్రామానికి చెందిన ఆనంద్ పూజారి, రాయచూరుకు చెందిన శరన్న బసవ ఈ వ్యక్తులు సెల్ఫోన్లు పోగొట్టుకోవడంతో ఫోన్లకు సంబంధించిన వివరాలు నూతన సిఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం సిఈఐఆర్ ద్వారా ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకమైన పరికరం కావున ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్లు చోరీకి గురైన లేదా పగోట్టుకున్నట్లయితే అధైర్య పడకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం సిఈఐఆర్ వెబ్సైట్ ను ఉపయోగించి రోజుల వ్యవధిలోనే ట్రేస్ చేసి ఫోన్లను రికవరీ చేయొచ్చు అన్నారు. కాబట్టి నూతన సిఈఐఆర్ పోర్టల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై నవీద్ కోరారు.

## ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి



**ధన్వాడ మేజర్న్యూస్:** ధన్వాడ మండలం గున్ము క్ల గ్రామానికి చెందిన రైతు రఘుపతి రెడ్డి తన పొలానికి వెళుతుండగా వరి కోత మిషన్ కిందికి ఒడ్డు కొట్టడానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు నివాలాంట్ కోడ్ ట్రాక్టర్ నడుపుతూ ప్రమాదవశాత్తు బోల్తా పడడం జరిగింది. అక్కడికక్కడే రఘుపతి రెడ్డి మరణించడం జరిగింది. ఆయన భార్య సుశీలమ్మ ఆయనకు ఒక కొడుకు ఇద్దరు బిడ్డలు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ చల్లని నీరు పంపిణీ

### - మండలయూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్ఆర్ శ్యాంసన్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** మండలకేం ద్రములోని జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేయుచున్న కూలీల దగ్గరకు మండల కోఆప్షన్ సభ్యులు మహమూద్. దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ శేఖర్. ప్రతాప్ వెళ్లడం జరిగింది కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని.మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనీ వారు ప్రచారం చేశారు ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ నాయకులు. ఎస్. ఆర్ శ్యాం సన్. ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు ఏర్పాటుచేసిన. మజ్జిగ. చల్లనీ. నీరును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎండి అహ్మద్ .అశోక్. ఎండి ప్రవీణ్. చంద్రశేఖర్. శివ. తదితరులు పాల్గొన్నారు

# రాబోయే ఐదు రోజులు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు

### - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో వచ్చే ఐదు రోజులు తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్ళరాదు అన్నారు. అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తలకు టోపీలు, రుమాలు పెట్టుకోవాలని, గొడుగులు సైతం వినియోగించాలన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచినీటిని తాగాలని సూచించారు. వేసవిలో అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయకూడదని, ఒకవేళ వెళ్లాల్సి వచ్చిన తెల్లవారుజామున బయలుదేరేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నలుపు, ముదురు రంగు, మందంగా ఉండే దుస్తులు కాకుండా తెలుపు, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి అన్నారు. కాఫీలు టీలను ఎక్కువ వేడి సమయంలో తాగరాదని, మజ్జిగ, కొబ్బరి బోండాలు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని తెలిపారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. వీరికి చికిత్స అందించేందుకు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే కాక తాగునీరు, ప్రథమ చికిత్స కి ట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. వృద్ధులు ఎండతో ఇబ్బంది పడకుండా నీడ పట్టునే ఉండేలా చూసుకోవాలని వివరించారు.

## ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ స్ఫూర్తితో ఎన్ఎస్యుఐ నాయకులు పనిచేయాలి

### - డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు




**అచ్చంపేట మేజర్న్యూస్:** ఎన్ఎస్యుఐ నాయకులు కార్యకర్తలు స్ఫూర్తితో పనిచేయాలని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి అచ్చంపేట నియోజకవర్గం నుంచి 50 వేల పై మెజారిటీ ఇద్దాం అని డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పాలనలో మణిపూర్ లాంటి రాష్ట్రాలలో మైనార్టీలకు, దళితులకు, ఆడవాళ్లకు జరిగిన అవమానం చాలని మరెవ్వరికీ ఇలాంటి అవమానం జరగకుండా ఆత్మగౌరవంతో జీవించాలంటే, భారత రాజ్యాంగం రక్షించబడాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందని వారన్నారు .ఎన్ ఎస్ యు ఐ నాయకుల శ్రమతో రాష్ట్రంలో అధికారంలోకి పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీని ఎన్ఎస్యుఐ నాయకులు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే విధంగా శ్రమించాలని అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు కోరారు అందరం కలిసికట్టుగా శ్రమించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని పిలిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బల్మూరు వెంకట్ గారి స్ఫూర్తితో ఎన్ఎస్యు ఐ నాయకులు అంతా పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, నర్సయ్య యాదవ్ రామనాథం రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకొనివెళ్ళాల్సిన భాధ్యత అందరిది

### : విజయేందిర బోయి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి



**అమ్రాబాద్ మేజర్న్యూస్:** ఈరోజు తెలంగాణ సెక్రటేరియట్ ఎస్సి %ఽ% ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల పేరుతొ మహాత్మా జ్యోతిబా పూలే, బాబు జగ్జీవాన్ రామ్ మరియు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ యొక్క జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి ఉత్సవాలకు విజయేందిర బోయి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖా వారు ముఖ్య అతిధిగా హాజరై, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకొనివెళ్ళాల్సిన భాధ్యత అందరిపైనా ఉందని చెప్పడం జరిగింది. సభా అధక్ష్యులు శ్రీ జి.ప్రశాంత్ కుమార్, అధ్యక్షులు, తెలంగాణ సెక్రటేరియట్ ఎస్సి %ఽ% ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ సెక్రటేరియట్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం కోసం కృషిచేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ రాము భూక్యా, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్.కిషోర్ కుమార్, శ్రీ రమేష్ కుమార్, కోశాధికారి శ్రీ బి.సోమన్న, శ్రీ జి.తులసీదాస్ (రాష్ట్ర అధ్యక్షులు, ఎం.ఎస్.టి.), జె. ప్రేమ్ (ప్రధాన కార్యదర్శి, టి.ఎస్.ఎస్.ఎ), కే.స్వామి, కే.శ్రీనివాస రావ్, భాను కిరణ్, నర్సింగ్, రాజీవ్ చంద్, సుధీర్, రవీందర్ తోపాటు కార్యవర్గం సభ్యులు మరియు సచివాలయంలో పనిచేసే ఉన్నత అధికారులు, సచివాలయంలోని వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులందరూ హాజరైనారు.

# వర్టికల్స్ పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి




**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఫంక్షన్ వర్టికల్స్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి జిల్లా వర్టికల్ ఇంచార్జ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా వర్టికల్ ఇంచార్జ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 14 వర్టికల్స్ గురించి ఒక్కొక్క వర్టికల్ ఇన్చార్జిలతో నెల వారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని,ఈ సమావేశంలో రిసెప్షన్, స్టేషన్ రైటర్, బ్లూ కోర్ట్ పెట్రో కార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, టెక్ టీం, 5'%ం%, కమ్యూనిటీ పోలీసింగ్, ట్రాఫిక్, స్టేషన్ ఇంచార్జ్, ఎస్హెచ్వో, ఐవో, వారెంట్స్, సమన్స్, సైబర్ క్రైమ్స్ ఈ 14 వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు పరచాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జరగబోయే ఎలక్షన్ లను దృష్టిలో ఉంచుకొని, ఇప్పటినుండే ఎస్ హెచ్ వోలు వారి మండలాల్లో తరుచుగా వెళ్లి, ప్రజలతో ,యువకులతో సత్సంబంధాలు ఏర్పరుచుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచి, గ్రామాలలో తిరిగే కొత్త వ్యక్తుల గురించి ఆరా తీయాలని ఆదేశించారు. ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సైబర్ క్రైమ్ కు సంబందించి ఆన్లైన్లో ఫిర్యాదులు వస్తే వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ , వనపర్తి డి.ఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి జిల్లా వర్టికల్ ఇంచార్జ్ డిఎస్పి కృష్ణ కిషోర్, వనపర్తి సీఐ నాగభూషణం, కొత్తకోట సీఐ శ్రీరాం బాబు, సి సి ఎస్ సి ఐ రవి పాల్, డీసీఆర్బి ఏఎస్ఐ భాష పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## అనుమనస్పదంగా మహిళా మృతి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో అద్దె ఇంట్లో ఉంటున్న నర్సాపూర్ గ్రామానికి చెందిన మహిళా బోయిని సాయిత్ర 35 అనుమనస్పందంగా మృతిచెందింది శనివారం తెల్లవారు జామున ఇంటి యజమాని గమనించి పోలీసులకు సమాచారం అందించారు దీంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు ఇది ఆత్మ హత్య నా? హత్య అనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది మృతురాలి భర్త ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగిగాపని చేస్తున్నట్లు సమాచారం ఈ విషయమై పోలీసులకు వివరణ కోరగా స్పందించలేదు.

## బుద్ధారం గండి దగ్గర నగదు పట్టివేత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గండి చెక్పోస్ట్ దగ్గర ఎన్నికల నియమాల ప్రకారం జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం వాహనాలను తనిఖీ చేస్తుండగా శనివారం రోజు ఇలాంటి ఆధారాలు లేకుండా 57,500 తీసుకొని వెళ్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి తిమ్మాజిపేట మండలం పుల్లగిరి తండాకు చెందిన మూడవ శ్రీను మోటార్ సైకిల్ పైన ఎలాంటి ఆధారాలు లేకుండా 57,500 తీసుకొని వనపర్తికి వస్తుండగా పట్టుకొని రూపాయల సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బీజేపీని ఓడించాలని సీఐటీయూ బుక్‌లెట్ విడుదల




**పాలమూరు మేజర్ న్యూస్ :** మతోన్మాద బిజెపిని ఓడించాలని సిఐటియు ఆధ్వర్యంలో రూపొందించిన బుక్లెట్ ను విడుదల శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆ సంఘం నాయకులు కిల్లె గోపాల్, కురుమూర్తి విడుదల చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మిక చట్టాలను యాజమాన్యాలకి అనుకూలంగా మార్చిందని, ,29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చి, కార్మిక హక్కులను హరించార ని పేర్కొన్నారు.

## 41ఎ సి ఆర్ పీసీ నోటీస్ ల పై అవగాహన : ఎస్సై పర్వతాలు,



**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ రితిరాజ్, ఆదేశాల మేరకు గద్వాల్ రూరల్ ఎస్సై పర్వతాలు ఆద్వర్యంలో పూడూరు గ్రామం లో ప్రజలకు కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి 41ఎ సి ఆర్ పీసీ నోటీస్ ల పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా గ్రామ%శీ% లోని శాంతి భద్రతలకు సంబంధించిన వివరాలు తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిదిలో 7 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ శిక్షలు పడే సెక్షన్ ల క్రింద కేసులు నమోదు అయిన కేసులలో నిందితులుగా ఉన్న వారు తప్పని సరిగా సంబంధిత పోలీస్ వారు అందించే 41(ఎ ) సి ఆర్.పి .సి నోటీస్ లు అందుకోవాలని అన్నారు. 7 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ శిక్షలు పడే ఐపీసీ కేసులలో మరియు స్పెషల్ లా కేసులలో సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రాకారం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండానే పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారానే ఆయా కేసులలోని నిందితులకు 41ఎ సి ఆర్ పి సి నోటీస్ లను అందజేయడం జరుగుతుంది. వాటిని నిందితులు తప్పకుండా అందుకోవాలి ఇట్టి నోటీస్ లను నిందితులకు ఇంటి దగ్గరగానీ , పోలీస్ స్టేషన్ దగ్గర గాని అందజేయడం జరుగుతుంది అని అన్నారు. అలాగే దూర ప్రాంతంలో ఉన్న వారికిరిజిస్టర్ పోస్టు ద్వారా నోటిస్ లు అందజేయడం జరుగుతుంది అని, వాటికి నిందితులు స్పందించి అందుకోవాలని, మరియు నిందితులు నోటీస్ లు అందుకొన్న తరువాత నోటీస్ లో పొందుపరచిన సూచనలను తప్పని సరిగా పాటించాలని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలమూరును గోస పెట్టి ముసలి కన్నీరు ఎందుకు? : - ఎమ్మెల్యే యెన్నం




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పాలమూరును గోస పెట్టి ఇప్పుడు ముసలి కన్నీరు ఎందుకు కారుస్తున్నావు అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు తెలంగాణ ఉద్యమాన్ని బ్రతికించడమే కాదు కెసిఆర్‌కు రాజకీయ బిక్ష కూడా పెట్టిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి అయినటువంటి కేసీఆర్ తనకు బిక్ష పెట్టిన పాలమూరును తుంగలో తొక్కి, పాతిక లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ని నిర్వీర్యం చేసి, కాలేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు పెట్టి మొదటి ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. ఏ కృష్ణ నది నీరు కోసం అయితే ఉద్యమాలు జరిగాయో, ఏ పోతిరెడ్డిపాడు కోసం పాలమూరు ప్రజలు గొంతెత్తి తెలంగాణ రాష్ట్ర రైతులు నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారో వాటన్నింటిని కాదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడి మన పాలమూరు ప్రజలను నిలువునా మోసం చేశారని అని ఆయన అన్నారు. 93 వేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోతిరెడ్డిపాడు నుంచి దొంగచాటుగా దోచుకు పోతుంటే జగన్మోహన్ రెడ్డి తో చీకటి ఒప్పందం కుదుర్చుకుని ఆంధ్రప్రదేశ్ లోని ఎంపి సీట్ల కోసం లాలూచీ పడి టిఆర్ఎస్ పార్టీ ని బిఆర్ఎస్ గా మార్చింది కేసిఆర్ స్వార్థం కాదా అని ఆయన ప్రశ్నించారు. భిక్ష పెట్టిన పాలమూరును సస్యశ్యామలం చేస్తా, వేలకొద్దీ కంపెనీలు తెచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తా అని కాకమ్మ కబుర్లు చెప్పి పది సంవత్సరాల కాలంలో ఒక్క సాగునీరు ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ, పట్టుమని పది కంపెనీలు కూడా పాలమూరుకు తేలేదు కానీ, తన సొంత జిల్లా అయినా మెదక్‌కు మాత్రం వందల కొద్దీ కంపెనీలను తెచ్చి అక్కడ అభివృద్ధి చేయడం జరిగింది ఆయన స్పష్టం చేశారు. అందుకే మన పాలమూరు ఓటర్లు చాలా విజ్ఞత తోటి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 14 సీట్లకు గాను 12 సీట్లను ఇచ్చి ముఖ్యమంత్రి స్థానంలో మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ని కూర్చోబెట్టారని ఆయన చెప్పారు. పాలమూరు పర్యటనలో నిన్న రుణమాఫీని గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని కేసిఆర్ అంటే హాస్యాస్పదంగా ఉందని, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల వాగ్దానంలో ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేస్తా అని వాగ్దానం చేసి రెండు సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ, ప్రజలు, రైతులు పోరాటం చేస్తే కానీ రెండు సంవత్సరాల తర్వాత మొదటి విడతగా కేవలం 25 వేలు లోపు రైతు రుణం కలిగన 3 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసిన చరిత్ర మీదని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించి విధ్వంసం చేశారని, వేల కోట్ల అప్పులను చేసి ఆర్థిక వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారాల్లోకి వచ్చి ఐదు నెలల కాలం కూడా పూర్తికాకుండానే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని ఆయన ధీమా స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క తో కలిసి ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బ్యాంకులతో చర్చించి ఇతరాత్ర ఆర్థికపరమైనటువంటి సర్దుబాట్లు చేసి రైతులను మేలు చేస్తామని ఆయన తెలిపారు ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇచ్చిన చరిత్ర మాది అని ఆయన అన్నారు. ఉద్యమం సమయంలో యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసింది మీరు కాదా అని, ఇప్పుడు మళ్లీ భూటకపు రాజీనామ నాటకాలు కొత్తగా దొంగ నాటకాలు మొదలు పెట్టారని హరీష్ రావు చేస్తున్నటువంటి రాజీనామాలను భూటకపు రాజీనామాలని, తెలంగాణ ప్రజలను ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. 2004 -2014 మధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అన్ని హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఆనాడు ఇచ్చినటువంటి వాగ్దానాలు అన్నింటిని అమలు చేశామని ఆయన స్పష్టం చేశారు . అంతేకాక తెలంగాణ ఇస్తామని, రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్ లో నష్టపోతామని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని ఆయన తెలిపారు. ఎన్నికల స్టంట్ తో దళిత బంధు పథకం లాంటి ఆర్థిక క్రమశిక్షణ లేని పథకాలను తెచ్చి కేవలం ఒక ప్రాంతానికి దళిత బంధువుని ఇచ్చి దళితులలో ఆశను రెచ్చగొట్టినటువంటి విధ్వంసకారుడుగా నిన్ను చూస్తారని కెసిఆర్ ను ఉద్దేశించి ఆయన అన్నారు. క్రమశిక్షణ తోటి ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేస్తామని ఆరు గ్యారెంటీలను తూచా తప్పక అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బిజెపితో ఉన్నటువంటి లోపాయికారీ ఒప్పందంతో పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించలేదని ఆయన అన్నారు రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోతుందని కనీసం డిపాజిట్ కూడా దక్కదని తెలిసి కొత్త నాటకాలకు బిఆర్ఎస్ పార్టీ తెర లేపుతున్నది ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, ఐ ఎన్ టి యు సి రాములు,లక్ష్మణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ మట్రస్టు బాధితులకు ఆర్థిక సాయం అందించాలి

### - ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణకు కెవిపిఎస్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ బాధితులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ కు శుక్రవారం మహబూబ్నగర్ కెవిపిఎస్ జిల్లా కమిటీ తరపున వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుంచి అగ్రకుల భూస్వాములు, ఆధిపత్య కులాల చేతిలో, దాడులు హత్యలు, అత్యాచారాలు,కుల దూషణలకు గురైన ఎస్సీ ఎస్టీ బాధితులకు ఇంతవరకు ఆర్థిక సాయం రాలేదని వారుకమిషన్ సభ్యులకి వివరించారు. మహబూబ్నగర్ జిల్లాలో 2022 లో 28, 2023లో 52 మంది, 2024 జనవరి నాటికి 10 మొత్తంగా 90 మందికి మూడు సంవత్సరాల నుంచి ఆర్థిక సాయం ఇవ్వలేదన్నారు. ఆర్థిక సాయం అందనందున బాధితులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని,చట్ట ప్రకారము ఎఫ్ఆర్ అయిన తర్వాత 25 శాతం 30 రోజుల్లో ఇవ్వాల్సి ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని,జిల్లా యంత్రాంగం కూడా సకాలంలో ప్రభుత్వాలకు నివేదికలు పంపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల మాణిక్యం రాజు, నాగిళ్ల బాలపీరు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ కు బయలుదేరిన జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ నాయకులు



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్, :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించడానికి ఈరోజు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాగర్ కర్నూల్ పట్టణం కేంద్రంలో రోడ్ షో లో పాల్గొంటున్న సందర్భంగా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ నాయకులు వారికి స్వాగతం పలకడానికి గ్రామం నుంచి బయలుదేరారు అలాగే నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకుంటామంటూ, ఆర్ఎస్పి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ, ఆర్ఎస్పి గెలుపే లక్ష్యం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బయలుదేరడం జరిగింది కార్యక్రమానికి గ్రామ యువ టిఆర్ఎస్ నాయకులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలో జాండ్ర సంఘం



మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్: జాండ్ర సంఘం ఆధ్వర్యంలో వైకుంఠ రథాన్ని శనివారం సమాజసేవకు ఉపయోగించేందుకు సంఘసభ్యులు ప్రారంభించారు. వైకుంఠ రథాన్ని కుల పెద్దలైన కోట్ల గుండప్ప కుమారుడు కోట్ల రాములు డొనేట్ చేశారు. ఈవైకుంఠ రథాన్ని కులాల కతీతంగా అందరికీ అందుబాటులో ఉంటుందని జాండ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కనికే లింగమయ్య, కాళ్ళ బుగ్గన్న, జాండ్ర సంఘ కౌన్సిలర్లు అంజయ్య,చెన్న వీరయ్య, బుట్ట వేదా,కో ఆప్షన్ రామలింగం, యువజన సంఘం అడక్ష్యుడు పవన్, మరియు కులపెద్దలు పాల్గొన్నారు.

## మే 1న ఔట్ సోర్సింగ్ జాబిత

### - జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఖాళీల వివరాలకు సంబంధించిన మొత్తం స్వీకరించిన దరఖాస్తులు, జోగులాంబ గద్వాల స్థానికులకు మాత్రమే పరిగణించి పూర్తి దరఖాస్తుల వివరములు అర్హతకు సంబంధించి జాబితా క్రింది విధంగా విడుదల చేయడమైనదని జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ = 694, ఆఫీస్ సబార్డినేట్ = 1533, ల్యాబ్ అటెండెంట్ = 204, థియేటర్ అసిస్టెంట్ = 04, మొత్తం = 2435, పైన తెలిపిన అర్హత జాబితాకు సంబంధించిన అభ్యంతరాలను దరఖాస్తుదారులు ఈనెల 28 నుండి 29 వరకు గద్వాల ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో తెలుపవచ్చన్నారు. మే 1న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని 02 న ప్రతి పోస్టుకు సంబంధించి లాటరీ పద్దతి ద్వారా ఎంఏఎల్డి కళాశాలలో తీయడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## బండలాగు పోటీలను ప్రారంభం చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీశ్రీ కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన అంతర్ రాష్ట్ర వృషభ రాజులచే బండలాగు పోటీలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జాతర సందర్భంగా బండలాగు పోటీలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుందని బండ లాగు పోటీలు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సతీష్ శిలా రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు మంగ దొడ్డి నాగశేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పేరు మేస్త్రి బాలయ్య కోదండ వెంకటయ్య బుచ్చన్న నాయక్ మెకానిక్ శంకర్ మేస్త్రి శివ వంకర కృష్ణయ్య ధన్వాడ నాగరాజు పార్థసారథి ఉపరి యాదగిరి తెలుగు బాలయ్య శివాలు కిషోర్ శివుడు వెంకటేష్ అనంతరాములు వెంకట్ రెడ్డి మల్లేష్ వెంకటేష్ రవి శంకరయ్య చరణ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు

## బొడ్రాయి ఉత్సవాలలో పాల్గొన్న ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాపేట్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామ దేవతల ఆరాధన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి,మాజీ మంత్రి బీఆరెస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, యువ నాయకులు అభిమన్యు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన నందీశ్వర విగ్రహావిష్కరణ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేదపండితుల మంత్రోచ్చారణతో కార్యక్రమాన్ని నిర్వహించి భజనలు చేస్తూ, టపాసులు పేల్చుతూ, శాలువలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలను సురక్షితంగా చూడాలని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను పూజించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆరెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి వెంకట్ రెడ్డి లక్ష్మి కృష్ణ గౌడ్ రవి గౌడ్ రాజశేఖర్ రెడ్డి అశోక్ అచ్చన్న తదితరులు ఉన్నారు.

## 114 క్వింటాల పిడిఎస్ రైస్‌ను పట్టుకున్న శాంతినగర్ పోలీసులు



**గద్వాల మేజర్ న్యూస్ :** శాంతి నగర్ పట్టణము లో ఒక ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినట్లు పోలీస్ లకు నమ్మదగిన సమచారం రాగ శాంతి నగర్ పోలీసులు రైడ్ చేసి 221 సంచులలో 114 క్వింటాల(62 క్వింటాలు రైస్ , 52 క్వింటాలు నూకలు ) పిడిఎస్ రైస్ ను గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపిఎస్ తెలిపారు. వివరాల్లోకెళితే: శాంతి నగర్ పట్టణము లోని కోయిల దిన్నే రోడ్డు నందు ఒక ఇంట్లో ప్రభుత్వం పేదలకు పంచే పిడిఎస్ బియ్యం ఉన్నట్లు నమ్మదగిన సమచారం రాగా శాంతి నగర్ సి. ఐ కె. ఎస్ రత్నం ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ తన సిబ్బంది తో కలిసి ఆ ఇంటి పై రైడ్ చేసి పిడిఎస్ బియ్యం ను గుర్తించడం జరిగింది. వాటిని పరిశీలించగా 117 సంచులలో 62 క్వింటాలు పిడిఎస్ బియ్యం ను, 104 సంచులలో 52 క్వింటాల పిడిఎస్ బియ్యం నూకలు (మొత్తం 221 సంచులు, 114 క్వింటాలు)ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమాని తెలుగు భాస్కర్ తండ్రి లేట్ ఆంజనేయులు, వయస్సు -38 సం "లు, వృత్తి- పిండి గిర్ని గ్రామం శాంతి నగర్ గా గుర్తించి అట్టి రైస్ ను సీజ్ చేసి నిందితుడి పై శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో నిఘా ఉంచడం జరిగిందని, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం తో పాటు అందుకు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లారాధని జిల్లా ఎస్పీ రితిరాజ్, తెలిపారు.

## ఈనెల 29న ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటరు చైతన్య మెగా ర్యాలీ

### - ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్






**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటరుకు తన బాధ్యతలను గుర్తుచేయడానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచనల మేరకు వనపర్తి జిల్లాలో మెగా ర్యాలీ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. ఏప్రిల్ 29వ తేదీన సాయంత్రం 5.30 నుండి దాదాపు 5000 మందితో మెగా ర్యాలీ నిర్వహించేందుకు అనుసరించాల్సిన వ్యూహం పై శనివారం ఉదయం తన ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5.30 నుండి మూడు ప్రాంతాల నుండి ఏక కాలంలో 3 ర్యాలీలు ఏర్పాటు చేయాలని మూడు ర్యాలీలు సాయంత్రం 6.00 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కలిసే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి ఒక ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం నుండి ఒక ర్యాలీ, టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుండి మరో ర్యాలీ ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు వాటికి సంబంధించిన సిబ్బంది, లబ్ధిదారులతో ఈ మెగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఒక్కో ర్యాలీలో కనీసం 2000 మంది ఉండాలని ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బంది, లబ్ధిదారులు వారి వారి సంప్రదాయ వేషధారణతో ర్యాలీ లో హాజరు కావాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని అదే సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి పారదర్శక ఎన్నికల నిర్వహణకు సహకరించే విధంగా ప్రజలను అవగాహన కల్పించాలనేది ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఏప్రిల్, 29వ తేదీన ఓటరు చైతన్య శోభాయాత్ర పేరుతో మెగా ర్యాలిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు వారి శాఖల సిబ్బందితో పాటు లబ్ధిదారుల సమీకరణకై బాధ్యతలను అప్పగించారు. ర్యాలీకి రోడ్డు భద్రత బందోబస్తు చేయాల్సిందిగా డిఎస్పీ వెంకటేశ్వర్లు ను సూచించారు. కనీస మౌలిక వసతుల ఏర్పాటు కొరకు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కవులు కళాకారులు, యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ ఓటరు చైతన్య శోభాయాత్ర లో స్వచ్ఛందంగా పాల్గొని తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

## నేడు పీయూలో జాబ్ మేళా

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** నేడు పాలమూరు యూనివర్సిటీ సెమినార్ హల్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనా అధికారి డా అర్జున్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జాబ్ మేళా హెటిరో ఫార్మా కంపెనీ నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ఇటీవల పీజీ కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, %డీ%. ఫార్మసీ, ఎంఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులు, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హాజరు కావొచ్చునని, ఎంపికైన అభ్యర్థులకు మంచి శాలరీ ఉంటుందని, రీసెంట్ సీవీ తో రావాలని ప్లేసెమెంట్ అధికారి అన్నారు.

## వంశీ చంద్ రెడ్డి గెలుపు ఖాయం

### - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలుపు ఖాయమని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాజాపూర్ మండల పరిధిలోని అగ్రహారం పొట్లపల్లి, కల్లేపల్లి, యారోన్ పల్లి,బీబీనగర్ తండా, నాన్ చెరువు తండా, (ప్రేమిలితండా సేవ్య తండా), ఈద్గాన్ పల్లి, మల్లేపల్లి గ్రామాలలో ఆయన కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు ఎంపీగా వంశీ చంద్ రెడ్డి గెలవడంతోపాటు ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే గద్దెనెక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదికి పైగా ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456